# కర్నూలు | నంద్యాల వార్త





4 నవంబర్ 2022 శుక్రవారం పేజీలు 4


## జాతీయస్థాయి క్రీడాపోటీలకు కర్నూలు కేంద్రంగా మారడం గర్వకారణం

### - మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్



**కర్నూలు, నవంబరు 3, ప్రభాతవార్త బ్యూరో :** జాతీయస్థాయి క్రీడా పోటీలను తరచుగా కర్నూలులో నిర్వహించడం వల్ల, జాతీయ స్థాయి క్రీడలకు కర్నూలు కేంద్రంగా మారడం గర్వించదగ్గ విషయమని మాజీ రాజ్యసభ సభ్యులు టిజీ వెంకటేష్ అన్నారు. డిసెంబరు 4వ తేదీన నగరంలో జరగనున్న దక్షిణ భారతదేశ స్థాయి కరాటే పోటీల పోస్టర్‌ను గురువారం తన చాంబర్‌లో టిజీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిజీ వెంకటేష్ మాట్లాడుతూ క్రీడల అభివృద్ధికి క్రీడాకారుల ప్రోత్సాహానికి తాను ఎప్పుడు ముందుంటానని తెలిపారు. క్రీడాకారుల సంక్షేమం కోసం టిజీవి స్పోర్ట్స్ ట్రస్టు ద్వారా క్రీడాకారులకు ప్రతి ఏటా సహకారం అందిస్తున్నామన్నారు. ఏబి కరాటే అకాడమీ ఇంచార్జ్ పోటీల నిర్వాహక కార్యదర్శి ఫయాజ్ మాట్లాడుతూ డిసెంబరు 4వ తేదీన నందికోట్కూరు రోడ్డులోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. సుమారు ఐదు రాష్ట్రాల నుండి 300మందికి పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని తెలిపారు.

# ఎమ్మెల్సీ చల్లా భగీరధరెడ్డికి సీఎం జగన్ ఘననివాళి..

### - కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సీఎం



**అవుకు, నవంబర్3, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు చల్లా భగీరధరెడ్డి హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ బుధవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన భౌతికకాయానికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గురువారం ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎమ్మెల్సీ చల్లా మరణం పార్టీకి తీరనిలోటని సీఎం జగన్ తెలియజేశారు. రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన చల్లా భగీరధరెడ్డి చురుకైన నాయకుడని మండల అభివృద్ధికి ఎల్లప్పుడు ముందుండే నాయకుడని సీఎం జగన్ గుర్తు చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం





కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చల్లా రామకృష్ణారెడ్డి కరోనాతో మరణించిన కొద్ది కాలంలోనే చల్లా భగీరధరెడ్డి అనారోగ్య కారణంగా మరణించడంతో పార్టీకి తీరనిలోటని ఈ సందర్భంగా సీఎం జగన్ తెలియజేశారు.

**వైసీపీకి ఎమ్మెల్సీ చల్లా సేవలు :** ఎమ్మెల్సీ చల్లా భగీరధరెడ్డి తండ్రి చల్లా రామ కృష్ణారెడ్డితో కలిసి హైదరాబాద్‌లోని లోటస్‌పాండ్‌లో 2019 మార్చి 8న వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. తరువాత జగన్ మోహన్‌రెడ్డి చల్లా రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్సీ పదవిని ఇచ్చారు. చల్లా రామకృష్ణారెడ్డి కరోనాతో 2020లో కరోనాతో మరణించారు. తండ్రి మృతితో ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానానికి చల్లా భగీరధారెడ్డిని 2021 ఫిబ్రవరి 25న వైఎస్సార్‌సీపీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఖరారు చేశారు.

● వివరాలు 2లో

## సామూహిక గృహ ప్రవేశానికి సిద్ధం కావాలి

- ప్రభుత్వ సేవలు అందించడంలో సచివాలయాలదే కీలక పాత్ర
- రైతులకు మెరుగైన సేవలు అందించాలి ; ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్



**ఓర్వకల్, నవంబర్03, ప్రభాతవార్త :** డిశంబర్ 21 నాటికల్లా అన్ని ఇళ్లను సామూహిక గృహ ప్రవేశాలకు సిద్ధం చేసేలా సంబంధిత శాఖ అధికారులు చేయాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓర్వకల్ మండలంలోని జగనన్న కాలనీ లేఔట్, గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఓర్వకల్ మండలకేంద్రంలోని జగనన్న కాలనీ లే అవుట్‌లో వివిధ దశల్లో ఉన్న గృహాలను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. ఇంకా మొదలు పెట్టని గృహాలను త్వరితగతిన పునాదులు తీయించాలన్నారు. లే అవుట్‌లో 17 మంది లబ్ధిదారులు ఉండడం లేదని వారిని వెంటనే సమీకరించి వాలంటీరుల , తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, జాయింట్ కలెక్టర్‌తో కలిసి వచ్చే శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. బేస్‌మెంట్ కంటే దిగువ స్థాయిలో ఉన్న ఇళ్లను బేస్‌మెంట్ స్థాయికి తీసుకురావాలన్నారు. సచివాలయం వారీగా విభజించ ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల ద్వారా పూర్తి చేయాలన్నారు. పురోగతిపై ఈఈలు ప్రతిరోజూ డీఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమీక్షించి ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధించాలన్నారు. సచివాలయాల తనిఖీలో ప్రజా సమస్యల పరిష్కార చర్యల నివేదిక, ఓటీఎస్ రికార్డులను ఆయన పరిశీలించారు. గ్రామంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల లబ్ది చేకూరేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు ఏసిన కియోస్కీ ఆపరేషన్ మిషన్ పరిశీలించారు. వాటిలో డేటా ఫీడ్ చేసే విధానాన్ని వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే ఈకాలానికి సంబంధించి విత్తనాల పంపిణీ ఎంత చేశారు, వాటిని ఎక్కడ నమోదు చేశారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి, కర్నూలు నగరపాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, హౌసింగ్ అధికారులు, తహసీల్దార్, ఎంపీడీలోఉ పాల్గొన్నారు.



## సచివాలయాల్లో..
# ప్రతిపనికి ఒకరేటు..!

- సిటిజన్ చార్టర్ పాటించని ఉద్యోగులు
- మేమింతే.. మాపనులింతే..
- పట్టించుకోని అధికారులు
- సమస్య వస్తే అధికారుల హడావిడి.. అనంతరం గప్‌చిప్..!

**ప్రజల వద్దకే పాలన అంటూ రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టింది. డిస్ట్రిక్ట్ సెలెక్షన్ కమిటీ ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ప్రజలకు పనులు చేయడం దేవుడికే తెలుసుకానీ సచివాలయ ఉద్యోగులు మాత్రం ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు ప్రతిపనికి ఒకరేటు పెట్టుకుంటున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. నంద్యాల పట్టణంలోని 43 సచివాలయాల్లో 380 మంది సచివాలయల్లో రెగ్యులర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. నెల నెలా జీతాలు తీసుకుంటు విధులను నిర్లక్ష్యం వహిస్తున్నారనే అరోపణలు వినిపిస్తున్నాయి. మూడు నెలల క్రితం సచివాలయ సిబ్బంది హాజరు కాకపోయినా జీతాలు చెల్లిస్తున్నారన్న అరోపణల మేరకు ఒక మేనేజర్, ఒక సి-4 క్లర్క్, మరో ఇద్దరు సచివాలయ ఉద్యోగులను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే ఇంతజరిగినా వారిలో మార్పురాకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపమే.**

**నంద్యాల, నవంబరు 3, ప్రభాతవార్తః** బయోమెట్రిక్ లేకపోవడంతో సచివాలయ ఉద్యోగులు ఎప్పుడు వస్తున్నారో, ఎప్పుడు పోతున్నారో తెలియని పరిస్థితి ఉంది. హాజరుపట్టిలో మాత్రం సంతకాలు చేసి ఉంటారు. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలో ప్లానింగ్, రెవిన్యూ, వాటర్ వర్క్స్, వెల్ఫేర్, శానిటేషన్‌ల శాఖలు అవినీతి మయంతో కూరుకు పోయాయి. ప్లానింగ్ సెక్షన్‌లో రూ.10 లక్షలు దుర్వినియోగం అయ్యాయని ఒక న్యాయవాది సమాచాహక్కు మేరకు ఇచ్చిన ఫిర్యాదు ఏమైందో? విజిలెన్స్ తనిఖీలు ఏమయ్యాయో? అంతా గోప్యమే. కార్యాలయంలో ఏ విషయం. బయటకు రానివ్వని వ్యవహారం. మున్సిపాలిటిలో ఓ అధికారి నిక్కచ్చిగా వ్యవహారిస్తుంటే మరో అధికారి సచివాలయ ఉద్యోగులకు అభయహస్తమిస్తుండడంతో అడిందే అటగా, పాడిందేపాటగా మారింది. మున్సిపాలిటిలో కొందరు అధికారులు చెప్పిందే వేదం. అధికారుల్లో కూడ వర్గాలు ఏర్పడ్డాయి. పట్టణంలో సచివాలయాల్లో దాదాపు 50 నుంచి 60 విధులకు ధుమ్మా కొడుతున్నా జీతాలు నెల నెలా వస్తున్నాయంటే దోపిడి ఎంత జరుగుతుందో జిల్లా కలెక్టరు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు. ప్లానింగ్, రెవన్యూ, వాటర్ వర్క్స్, వెల్ఫేర్, శానిటేషన్ విభాగాల్లో ముడుపులిస్తే తప్పా పనిజరగడం లేదన్నారు. ఈకార్యలయంలో ప్రతిపనికి లంచం లంచం. లంచం లేనిదే పనిజరగడం లేదని అరోపణలున్నాయి. అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవరసం ఉంది.

## రోళ్లపాడులో..
# నేలనెమలి విహారం..!

**మిడుతూరు, నవంబర్03, ప్రభాతవార్త :** ప్రతి యేడాదిలాగే ఈ యేడాది వలస వచ్చి నేల నెమలి రోళ్లపాడు సెంచరీలో వన విహారం చేస్తూ కనువిందు చేస్తుంది. మండలంలోని రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షన కేంద్రంలో ప్రపంచంలోనే అత్యంత వేగంగా అంతరించిపోతున్న పక్షుల జాబితాలో మొదటిస్థానంలో ఉన్న ది గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ బట్టమేక పక్షితో పాటు అదేవిధంగా అంతరించిపోతున్న జాబితాలో నేలనెమలి కూడా ఒకటి. ప్రతియేడాది సంవత్సరాంతంలో నేలనెమలి బారక గడ్డికి ఆవాసమైన రోళ్లపాడు సెంచరీలో సంచరించడం ఆనవాయితీ. ఇది ఎలా ఉంటుందంటే నలుపు తెలుపు ఆకారంలో ఉంటూ దీని తలపై ఈకలు ఆకర్షణీయంగా ఊగుతూ ఉంటాయి. ఇది నేలై నడుస్తుంది. దీనికి రెక్కలు ఉన్న చెట్లపై సంచరించదు. కారణం దాని పాదాలకు మూడు వేళ్లు ముందుకు ఉండడం వల్ల ఏదైనా కొమ్మలు పట్టుకోవడానికి పట్టుఉండదు. ఇది సంవత్సరానికి ఒకసారి రెండు లేదామూడు గుడ్లు మాత్రమే పెట్టి 21 రోజుల్లో పొదుగుతుంది. ఈ పచ్చి ఏపుగా పెరిగిన గడ్డిలో నివాసం ఏర్పరుచుకుని జిట్టలు మిడతలు చిన్న బల్లులు గడ్డి గింజలను ఆహారంగా తీసుకుంటుంది. ఈ పక్షి ఆడ పరిచిన ఆకర్షించడానికి గాల్లో ఎగిరి ఆకర్షనీయంగా విన్యాసాలు చేస్తుంది. ఇండియాలో దాదాపు మూడు వేలదాకా ఉంటాయి. రోళ్లపాడు సెంచరీలో ప్రస్తుతం 13 పక్షుల దాకా ఉంటుంది. ఇవి రైతులకు నేస్తాలు పంటలను నాశనం చేసే చీడపురుగులను తింటాయి. ఇది చూడడానికి చాలా అందంగా ఉంటుంది. ఈపక్షికి ప్రమాదం జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపైన ఉంది.



## ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

### - అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెదేపా నుండి 250 కుటుంబాలు వైసిపిలోకి చేరిక : మంత్రి



**ఆలూరు, నవంబరు 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయ రాం అన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి గుమ్మనూరు జయరాం సమక్షంలో హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన తెదేపా నాయకులు పూజారి శేషన్న, పూజారి మల్లికార్జున, పూజారి మంజప్ప, పూజారి గోవిందప్ప, పూజారి నాగప్ప, పూజారి నాగేంద్రప్పలు వైకాపా పార్టీలోకి చేరారు. మంత్రి వారికి వైకాపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ సిఎం జగన్ మూడేళ్ల సుపరిపాలనలో రాష్ట్రంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం చూసి ఆకర్షితులై వారు తెదేపాను వీడి వైసిపిలోకి చేరారన్నారు. వైకాపా పార్టీలో సిఎం జగన్ వైకాపా ప్రభుత్వంలో కురువ సోదరులకు రాజకీయంగా పెద్దపీఠ వేశారన్నారు. అలాగే వైకాపాలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. వైసిపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పార్టీలో చేరిన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, హాలహర్వి జడ్‌పిటిసి లింగన్న, కన్వినర్ భీమప్పచౌదరి, కురువ డైరెక్టర్ బజారప్ప, నాయకులు లింగ మల్లప్ప, దిబ్బలింగ తదితరులున్నారు.

## అభివృద్ధి చేసేది ఏవరో అలోచించాలి : టిజి భరత్



**కర్నూలు న్యూసిటీ, నవంబరు 3, ప్రభాతవార్తః** కర్నూలును అభివృద్ధి చేసేది ఏవరో అలోచించి రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ టిజి భరత్ అన్నారు. గురువారం నగరంలోని 49వ వార్డు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంతో పాటు ఒకరోజు అన్న క్యాంటిన్ కార్యక్రమంలో పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి టిజి భరత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా టిజి భరత్ మాట్లాడుతూ కర్నూలు అభివృద్ధి కోసం ఎన్నో ప్రణాళికలు పెట్టుకున్నామన్నారు. తమకు ఒక్క అవకాశం ఇస్తే కర్నూలు ప్రజలకు అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తామన్నారు. అన్న వర్గాలకు ఉపయోగపడే అన్నక్యాంటిన్లను ఈప్రభుత్వం తీసివేసిందన్నారు. అందుకే వీటి ప్రాధాన్యత తెలియడం కోసం ప్రతివార్డులో ఒకరోజు అన్నక్యాంటిన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అనంతరం సోమిశెట్టి మాట్లాడుతూ కర్నూలుకు అభివృద్ధి కావాలంటే టిజి భరత్ ఎమ్మెల్యే అవ్వాలన్నారు. కార్యక్రమంలో తెలుగుయువత రాష్ట్ర ఉపాధ్యక్షులు నవీన్, తెదేపా నగర అధ్యక్షులు గున్నామార్క్, నేతలు గోపినాథ్‌రెడ్డి, శంకర్‌సింగ్, సాయి రాజు, పరమేష్, అక్బర్, హనుమంతు వివిధ వార్డుల ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ చల్లా భగీరధరెడ్డి మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యేలు



**బనగానపల్లె, నవంబర్3, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ చల్లా భగీరధరెడ్డి మృతికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిలతోపాటు వారి సోదరులు వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి, కాటసాని ప్రసాదరెడ్డి మరియు అవుకు మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. గురువారం వారు అవుకుకు చేరుకుని ఎమ్మెల్సీ చల్లా భగీరధరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ చల్లా పార్టీకి అందించిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. అలాగే అవుకు మండల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వారు కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్ రెడ్డి, యాగంటిపల్లె వైసీపీనాయకులు బండి బ్రహ్మానందరెడ్డి తదితరులు ఉన్నారు.

## చంద్రగ్రహణం కారణంగా..
## ఆలయ ద్వారాలు
# మూసివేత

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్03, ప్రభాతవార్త :** శ్రీశైలక్షేత్రంలో ఈ నెల 8వ తేదిన చంద్రగ్రహనం కారణంగా ఉదయం 6:30 గంటల నుండి సాయంత్రం 6:30 గంటల వరకు ఆలయ ద్వారాలు మూసివేయడం జరుగుతుంది శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న తెలిపారు. కాగా 8 వ తేది వకువజామున 3.00 గంటలకు ఆలయద్వారాలు తేరచి ముందుగా మంగళవాయిధ్యాలు, తరువాత 3.30 గంటలకు సుప్రబాతసేవ, ప్రాతకాల పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తరువాత 4.30 గంటలకు శ్రీస్వామిఅమ్మవార్ల మహమంగళహరతులు జరిపించడం జరుగుతుందన్నారు. తదుపరి భక్తులను సర్వదర్శనానికి అనుమతించడం జరుగుతుందని పేర్కన్నారు. భక్తులందరికి శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. తదుపరి రాత్రి 8.00 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించడం జరుగుతుంది. కాగా గ్రహణం కారణంగా 8 వ తేదిన అన్ని ఆర్జితసేవలు, శాశ్వత సేవలు, పరోక్షసేవలు నిలుపుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా 8 వ తేది మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ కూడా నిలుపుదల చేయడం జరుగుతుంది.

# పిచ్చి మొక్కల పేరుతో పచ్చనోట్లకు నామం..!

### - జనరల్ నిధులను జలహారతి పనుల పేరుతో కర్పూరంలా కరిగించేస్తున్న అధికారులు..



**ఆదోని, నవంబరు 3, ప్రభాతవార్త :** జలహారతి కార్యక్రమానికి విచ్చేస్తున్న పట్టణ ప్రజల మనోభావాలను దృష్టిలో ఉంచుకుని రామజల పరిసర ప్రాంతంలో (పిచ్చిమొక్కలు, ముళ్ల చెట్లు పేరుతో పచ్చనోట్లకు నామం)అనే కార్యక్రమం నడుస్తుంది. గత వారంరోజులుగా రెగ్యులర్ పారిశుధ్య కార్మికులు, మరికొందరితో ఈ పిచ్చిమొక్కలు తొలగించడానికి పనులు చేయిస్తున్న అధికారులు, పర్యవేక్షిస్తున్న నాయకులు మున్సిపల్ వర్కర్లతో పనిచేయించి ఏ లెక్కన బిల్లు నొక్కాలని చూస్తున్నారో రామజల చెరువుకే ఎరుక..? ప్రజాధనాన్ని కర్పూరంలా కరిగించేస్తూ గత కొన్ని రోజులుగా ఆదోని సోషల్ మీడియాలో నెట్టింట్లో పట్టణ ప్రజానీకామంతా ఈ బిల్లు గురించి అధికారులపై చిందులేస్తూ చెవి కొరుక్కుంటూ, అరచేతిలో ఉన్న ఫోను నొక్కుంటూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పిచ్చిమొక్కల పేరుతో కట్టలు కట్టలు పచ్చనోట్లు దోచుకో దాచుకో కార్యక్రమానికి కర్పూర హారతితో శ్రీకారం చుట్టిన అధికారుల లెక్కల ప్రకారం చూస్తే ఏ పనికి ఎంతని తెలిస్తే హవ్వా అంటూ అందరూ ముక్కున వేలేసుకోవాల్సిందే మరి..? ఇవి కాకిలెక్కలు కాదండోయ్.. ఏకంగా పచ్చ కాగితాలు మింగేసే మంగళహారతి లెక్కలే..లెక్కల్లో చేర్చేస్తారు. వివరాల్లోకి వెళితే బుధవారం ప్రభాతవార్తలో(జలహారతికి జనరల్ నిధులు) అనే కథనం ద్వారా పిచ్చిమొక్కల పేరుతో లక్షల బిల్లు అధికారులు ఉంచిన విషయం పాఠకులకు విధితమే. లక్షలలక్షలు ప్రజాధనానికి నామం పెట్టాలనుకున్న నాయకులు, అధికారులు చేతివాటానికి రామజల చెరువు పరిసరప్రాంతంలో వెలసిన పిచ్చిమొక్కలే సాక్షిగా ఉన్నాయి. ఈ లెక్కల గురించి కౌన్సిల్ అజెండాలో చూస్తే పురపాలక శాఖ సాధారణ నిధుల నుండి ఏకంగా(రూ.4,50,000) అవునండి అక్షరాలా నాలుగు లక్షల యాభైవేల రూపాయాల బిల్లు మంగనీకి చెరువు పక్కన పిచ్చిమొక్కల పనుల పేరుతో ఉంచారు. మరి ఈ బిల్లు తాలుకు వివరాలు సాధారణ కౌన్సిల్ సమావేశంలో గత నెల 29న కౌన్సిల్ అజెండాలో పొందుపరిచిన 7వ అంశంలో ఉంచి కౌన్సిల్ ఆమోదం కొరకు కూడా ఉంచారు. మన ఇంజనీర్లు ఓహో కార్తీకమాసం కదా జలహారతి కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు తీర్థప్రసాదాలకో..అల్పాహారానికో..లేక ముఖ్యమైన అతిథులకొరకు భోజనాలకు అనుకుంటే మరోమారు చెరువులో కాలేసినట్టే. ఈ డబ్బు ఖర్చు చేసేది కేవలం చదును చేయడానికి మాత్రమేనండోయ్. ఈ పిచ్చిమొక్కలు పచ్చనోట్ల కథవైపు మనం తొంగి చూస్తే 1) రామజల చెరువుపై భాగంలో పిచ్చిమొక్కలు తీయడానికి రూ.90వేలు, 2) చెరువు కిందభాగంలో పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు తీయడానికి రూ.90వేలు, 3) జలహారతికి వచ్చే భక్తుల భద్రత బారికేడ్లకు రూ.90వేలు, 4) జలహారతికి స్టేజి, మైకు, లైటింగ్‌కు రూ.90వేలు, 5) రామజల పరిసర ప్రాంతం (డేబ్రిస్)శిథిలాల దగ్గర ముళ్లపొదలు తీయడానికి రూ.90వేలు మొత్తం కలిపితే రూ.4,50,000లు లెక్కలు రాశారు. అదేంటో కానీ ఒక్కోపనికి సరిగ్గా సరిపడా రూ.90వేలు అంచనా వేసిన అధికారుల మేధాశక్తికి మెచ్చుకోక తప్పదు మరి. ఈ అజెండాను కౌన్సిల్‌లో ఉంచినా అధికార పార్టీకి చెందిన ఏ ఒక్క కౌన్సిలర్ అంత డబ్బులు దేనికి కొన్ని నెలల క్రితమే కదా చైర్మన్ ఆద్వర్యంలో రామజల గడ్డపై మొత్తం భద్రం చేశాము అయినా ఇంతమంది పారిశుద్ధ్య కార్మికులుండగా మన దగ్గర జెసిబి వగైరా పరికరాలు ఉండగా పిచ్చిమొక్కలకు రూ.4.50లక్షల ఖర్చు ఎందుకు చేస్తారని ఏ ఒక్కకౌన్సిలర్ సమావేశంలో..

2లో

# చల్లా భగీరథరెడ్డికి సీఎం జగన్ ఘననివాళి

(మొదటి పేజీ తరువాయి)
ఎమ్మెల్సీగా పదవి స్వీకరించిన మొదలుకుని పార్టీ కొరకు అంకితభావంతో పనిచేశారు.అప్పుడు మండల అభివృద్దే ధ్యేయంగా అనేక అభివృద్ది పనులకు శ్రీకారం చుట్టారు.కాని చల్లా భగీరథరెడ్డి అకాల మరణం చెందారు.దీంతో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఎమ్మెల్సీ చల్లా మరణం పార్టీకి తీరనిలోటని సీఎం జగన్ తెలియజేశారు.

**ఎమ్మెల్సీ బాల్యం :** చల్లా భగీరథరెడ్డి తండ్రి చల్లా రామకృష్ణారెడ్డి చల్లా భగీరథరెడ్డి 1976 మే 28న జన్మించారు.ఆయన అప్పుడు పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశారు.ఈ సమయంలోనే నాయకుని లక్షణాలు తనకు వచ్చాయి.అనంతరం ఓయూ యూనివర్శిటీలో ఎం.ఏ.పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు.తరువాత తండ్రితోపాటు కలిసి రాజకీయాల్లోకి ప్రవేశించారు. 2003 నుండి 2009 వరకు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. 2007-2008 మధ్య ఆల్ఇండియా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా పనిచేశారు.2019లో తండ్రితో కలిసి వైఎస్సార్‌సీపీ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో చేరారు.

**కుమారులంటే ఎంతో ప్రేమ :** చల్లా భగీరథరెడ్డి భార్య చల్లా శ్రీదేవి వీరిద్దరికి ఇద్దరు కుమారులు. మొదటి కుమారుడు చల్లా అభిషేక్ రెడ్డి,రెండవ కుమారుడు జూనియర్ చల్లా రామకృష్ణారెడ్డి,చల్లా భగీరథరెడ్డికి తన కుమారులంటే ఎంతో ప్రేమ పార్టీ సమావేశాలకు,అభివృద్ది కార్యక్రమాలకు ఎక్కడికి వెళ్లినా చల్లా భగీరథరెడ్డి తన ఇద్దరు కుమారులతో కలిసి హాజరయ్యేవారు.అలాగే ఇద్దరు కుమారులకు తానే గురువై క్రమశిక్షణ, వినయం, మర్యాదలను నేర్పించారు.మండలంలోని ప్రజలను తన బిడ్డలవలే భావించి ఎటువంటి సమస్య వచ్చిన తాను ముందుండి పరిష్కరించేవారు.

## పిచ్చి మొక్కల పేరుతో పచ్చనోట్లకు నామం..!

(మొదటి పేజీ తరువాయి) బల్లగుద్ది మాట్లాడలేకపోయారెందుకో మరి..? ప్రజా కోర్టులో గెలుపొందిన నాయకులు ప్రజల తరఫున కౌన్సిల్‌లో ప్రశ్నించేది పోయి కారా..బూంది..తిని తిరిగి రావడంతో ప్రజలపై నాయకులకు చిత్తశుద్ది లేకపోయిందనడంలో ఇట్టే అర్థమౌతుంది. ఈ వ్యవహారంలో అధికార పార్టీకి చెందిన ఓ ఉపాధ్యక్షుడు,కొందరు వార్డు నాయకులు, మరికొందరి అధికారుల చేతివాటము బలంగా ఉందని సొంత శాఖలోనే కోడైకూస్తుండడం గమనార్హం. పురపాలక శాఖ అధికారులు, నాయకులు ప్రజాధనంపై ఇలా కన్నేసి ఇష్టారాజ్యంగా ప్రజల సొమ్మును రాబందుల్లా పీక్కుతిని కాజేస్తున్నారని అటు ప్రజాసంఘాలు,ఇటు ప్రతిపక్షాలు అధికారులు,నాయకులు తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు ప్రజాధనాన్ని,ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ పిచ్చి బిల్లులపై గళమెత్తి అధికారులను నిలదీయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. లేనియెడల గడప గడప కార్యక్రమంలో శాసనసభ్యుడి దృష్టికి తీసుకెళ్లి నిలదీస్తామని కొందరు పెదవి విరుస్తున్నారు. ఇదిలావుండగా ఈ విషయం అధికారులకు,నాయకులకు, పురప్రజలకు నిలదీసేసరికి లక్షల బిల్లును కుదించి వేలకు సరిపెట్టారని తెలిసింది. ఈ పిచ్చిమొక్కల బిల్లు గురించి మున్సిపల్ ఇంజనీర్ నాగభూషణంరెడ్డిని వివరణ కోరగా కౌన్సిల్ అజెండాలో పిచ్చిమొక్కలు, ముళ్లకంపలు వివిధ పనుల గురించి 7వ అంశంలో బిల్లు పొందుపరిచింది వాస్తవమే కానీ మేము ఇప్పటివరకు జలహారతి పనులు జరిపించుటకు ఏ నిధులు వినియోగించలేదు. మా మున్సిపల్ పారిశుద్య కార్మికుల చేతనే మొత్తం పరసర ప్రాంతమంతా పనులు జరిపించాము. కేవలం పార్క్ ఆవరణలో కొన్ని చోట్ల పెయింటింగ్ పనుల నిమిత్తం కేవలం రూ.15వేలు మాత్రమే ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

## పవన్ ఒంటి పై గీతపడ్డా రాష్ట్రం తగలబడిపోతుంది

- జనసైనికులు



**బేతంచెర్ల, నవంబర్ 3, ప్రభాతవార్త:** జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ ఒంటి పై గీతపడ్డ రాష్ట్రం తగల బడిపోతుందని ఆ పార్టీ నాయకులు గురువారం హెచ్చరించారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నాగరాజు, డోన్ నియోజకవర్గం వీర మహిళ చాముండే శ్వరి, మండల నాయకులు మద్దిలేటి స్వామి, మధుకుమార్‌లు విలేకరులతో మాట్లాడారు.గత రాత్రి పవన్ కళ్యాణ్ ఇంటి చుట్టు జరిగిన ఘటనలు రాజకీయంగా పవన్ కళ్యాణ్‌ను ఎదుర్కొలేకనే భౌతికంగా దెబ్బకొట్టేందుకు ఏపీ ప్రభుత్వం యత్నిస్తుందని అర్థమవు తుందన్నారు.పొరపాటున కూడా పవన్ కళ్యాణ్ పై ఎలాంటి దాడి జరిగినా రాష్ట్రం రావణకాష్టంలాగా మారడం ఖాయమని శాంతిభద్రతలు అదుపు చేయడం ప్రభుత్వ తరంకాదని వారు హెచ్చరించారు. ప్రభుత్వ పెద్దలు రాజకీయంగానే పవన్‌కళ్యాణ్‌ను ఎదుర్కోవాలని భౌతికమైన దాడుల యత్నాలను మానుకోకపోతే తీవ్ర పరిణామాలు చవిచూడాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు.

## అక్రమ అరెస్టును నిరసిస్తూ టిడిపి నాయకులు నిరసన

**ఎమ్మిగనూరు,నవంబర్ 03 ప్రభాతవార్త:** టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్న పాత్రుడుని పోలిసులు అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ జాతీయ టిడిపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్టేట్ కాల్ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు నియోజక వర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి అధ్వర్యంలో ఎమ్మిగనూరు నియోజక వర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత, తెలుగు మహిళలు, ఎన్‌టిఆర్,బాలకృష్ణ అభిమానులు, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులతో కలసి స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ నుండి అంబెద్కర్ విగ్రహం వరకు నిరసన తెలియచేసి అంబెద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు.ముఖ్యమంత్రి ఒక సిఎంలా కాకుండా రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్ట్ చేయడం దుర్మార్గమని అన్నారు. అధికారంలో వచ్చిన నాటి నుండి అయ్యన్న కుటుంబాన్ని ప్రభుత్వం వెంటాడుతోందని, ఇప్పటికూ పదికి పైగా కేసులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యన్న ప్రాతుడిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## గూడూరులో అడ్డదిడ్డంగా వేసిన బంకులు తొలగింపు

**గూడూరు, నవంబర్ 3, ప్రభాతవార్త :** గూడూరు నగరం పంచాయతీలో కూరగాయాల మార్కెట్‌లో కొంత మంది స్థలాన్ని ఆక్రమించి వేసుకున్న బంకులను కమీషనర్ శ్రీనివాసులు,ఎస్ఐ నారాయణరెడ్డిలు తొలగించారు. కమీషనర్ మాట్లాడుతూ గూడూరు నగర పంచాయతీలో ఎక్కడైన నగర పంచాయతీలో అనుమతులు లేకుండా బంకులు వేసుకుంటే వాటిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బంకులు వేసుకునే వారు ముందుగా నగర పంచాయతీ అనుమతి తీసుకోవాలని సూచించారు.

## గ్రామాభివృద్ధిలో తోడ్పాటు అందిస్తాం

**దేవనకొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధిలో తమవంతు తోడ్పాటు అందిస్తామని గ్రామాభివృద్ధి సేవాసమితి అసోసియేషన్ అధ్యక్షులు హరిస్వామి,ఉపాధ్యక్షులు జగదీష్,ప్రధాన కార్యదర్శి,సహాయ కార్యదర్శులు సత్యనారాయణ,ఓబుల్‌రెడ్డి, కోశాధికారి ప్రతాప్‌రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం మండలంలోని జిల్లేడు బుడకల గ్రామంలో గ్రామ అభివృద్ది సేవా సమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి గ్రామఅభివృద్ది సేవా సమితి అసోసియేషన్ ఏర్పాటు చేశారు. గ్రామాభివృద్ధిలో తాము భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు. సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో వలసల నివారణ, గ్రంథాలయం ఏర్పాటు,యువతకు ఉపాధి తదితర సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి సేవా సమితి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి విజయానికి కృషి చేయండి

**తుగ్గలి,నవంబరు 3,ప్రభాతవార్త :** మండలంలో పట్టభద్రుల ఓట్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ నెల 7వ తేదీలోపు ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి నివాస గృహంలో మండలంలోని వైసిపి ముఖ్య నేతలతో ఎమ్మెల్యే సమావేశమై పట్టభద్రుల ఓటర్స్ నమోదుపై పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 7వ తేదీ చివరి తేదీ కావడంతో ఓటరు నమోదుకు ప్రతిఒక్క నాయకుడు తమ గ్రామంలోని గ్రాడ్యుయేట్‌లతో ఓటు నమోదుకు కృషి చేయాలని కోరారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి వైసిపి పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రరెడ్డి గెలుపునకు అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు జిట్టా నాగేష్,సహకార సంఘం అధ్యక్షులు విజయలక్ష్మి, జడ్‌పిటిసి పులికొండ నాయక్,మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లికార్జునరెడ్డి,నాగప్ప,మండల కోఆప్షన్ సభ్యులు చాంద్‌భాషా,సర్పంచ్‌లు,ప్రభాకర్‌రెడ్డి,ఎంపిటిసిలు రాజు, జల్లా సుంకన్న,మునెప్ప,వైసిపి నాయకులు శ్రీనివాసరెడ్డి,రామచంద్రారెడ్డి, రాతన మోహన్‌రెడ్డి,తుగ్గలి మోహన్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, ఉమామ హేశ్వర్‌రెడ్డి, అట్లా బసిరెడ్డి,అమర్‌నాథ్‌రెడ్డి,సురేంద్రనాథ్‌రెడ్డి,నాగభూషణ్‌రెడ్డి,నాగిరెడ్డి, వెంకటరాముడు, హనుమంతు,రవి,రాంకొండ సుధాకర్‌రెడ్డి,మారెళ్ల సుధాకర్‌రెడ్డి,లింగన్న,గణ మద్దిలేటి, మునిరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,విష్ణువర్థన్ రెడ్డి,హనుమంతరెడ్డి, సతప్ప,గంగాధర్, ఓబులేషు, గోవిందరాజులు, కొట్టాల హుస్సేన్‌భాష,వెంకటేశ్వరరెడ్డి, సుంకన్న,రంజాన్,సుభాన్, బాబునాయక్,అశోక్ నాయక్,రాము నాయక్,బీమానాయక్,చిరంజీవి,గిడ్డయ్య, వెంకటేష్,చంద్రన్న,లక్ష్మణస్వామి,రంగడు తదితరులున్నారు.

## మార్కెట్‌యార్డులో పందుల బెడద పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**నందికొట్కూరు,నవంబర్ 3,ప్రభాతవార్త:** స్థానిక మార్కెట్‌యార్డులో రైతులు వేసుకున్న ధాన్యంపై పందులు విచ్చల విడిగా తిరుగుతు నాశనం చేస్తున్నాయని దీనిపై యజమానులకు తెలిపిన పట్టించుకోవడ లేదని యార్డు కార్యదర్శి నాయక్ గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. రైతులు తమ ధాన్యాన్ని మార్కెట్‌యార్డులో పెట్టేందుకు భయపడుతున్నారని దీంతో ప్రైవేట్ గిడ్డంగులను ఆశ్రయిస్తున్నారని ఆయన తెలిపారు. మార్కెట్‌యార్డును నమ్ముకొని దాదాపు 30 కుటుంబాల హామీలు ఉన్నారని అయితే పందుల బెడద వలన రైతులు రాక పోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే తగు చర్యలు ఏఐటియుసి నాయకులు కె.బాస్కర్‌రెడ్డి, పి.వెంకటేశ్వర్లు, పక్కీర్‌సాహెబ్ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు,

## బాల్య వివాహాల నివారణకు కమిటీలు..

**కోసిగి, నవంబరు 3, ప్రభాతవార్త :** బాల్య వివాహాలను అరికట్టేందుకు గ్రామాల్లో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి బాల్య వివాహాలను నివారించాలని కోసిగి మేజరు గ్రామ సర్పంచ్ సంజీపోగు అయ్యమ్మ అన్నారు.. గురువారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామంలోని 19 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లతో సమావేశం ఏర్పాటు చేసారు.. ఈ సందర్భంగా సర్పంచ్ అయ్యమ్మ మాట్లాడుతూ నేటి ఆధునిక కంప్యూటర్ కాలంలో కూడా చిన్న పిల్లలకు వివాహాలు చేసి వారి బాల్య జీవితాలను బుగ్గి పాలు చేస్తున్నారన్నారు.. కావున వీటిని నిర్మూలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు.. ఈ కమిటీకి గ్రామ సర్పంచ్ అధ్యక్షుడిగా వ్యవహరిస్తూ కమిటిలో సభ్యులుగా పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, స్థానిక పాఠశాల ఉపాధ్యాయుడు, పొదుపు గ్రూప్ లీడర్, ఆరోగ్య కార్యకర్త, ఒక యూత్ మహిళా, గ్రామాధికారి, ఆశా వర్కర్‌లు సభ్యులుగా ఉంటూ కమిటికి కన్వీనర్‌గా అంగన్‌వాడీ టీచర్ వ్యవహారిస్తారని తెలిపారు.. ఈ సందర్భంగా బాల్య వివాహాల నివారణ కమిటికి సంబందించిన విధి విధానాలను సర్పంచ్ అయ్యమ్మ చేతుల మీదుగా అంగన్‌వాడీ టీచర్లు అందుకున్నారు.. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కార్యదర్శి హరూన్ రశీద్‌ఖాన్ కోసిగిలోని 19 కేంద్రాల అంగన్‌వాడీ టీచర్లు, నాయకులు సంజీపోగు రాజేష్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## ఆర్టీసిలో ఐటిఐ విద్యార్థులకు అప్రెంటీషిప్ ఉద్యోగాలు

**నంద్యాల విద్య, నవంబరు 3, ప్రభాతవార్త:** జిల్లాలో ఐటిఐ పాస్ అయిన అభ్యర్థులు ఎపీఎస్ఆర్టీసిలో అప్రెంటిషిప్ చేయడానికి అసక్తిగల అభ్యర్థుల నుంచి ఈనెల 7 నుంచి 21 వరకు అన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించుకోవాలని ఆర్టీసి జోనల్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రవి తెలిపారు. నంద్యాల జిల్లాలో ఐటిఐ పూర్తిచేసిన అభ్యర్తులు మాత్రమే ఈఅప్రెంటిషిప్ కొరకు అర్హులు. సీనియార్టీ అధారంగా ఎన్నిక జరుగుతుంది.ఎటువంటి రాతపరీక్ష ఉండదు.జిల్లాలో డిజిల్ మెకానిక్ 40, మోటర్ మెకానిక్ 4, ఎలక్రీషియన్ 4, వెల్డర్ 2, పెయింటర్ 1 తో కలిపి జిల్లాలో 51 అప్రెంటిషిప్‌ల కొరకు దరఖాస్తుచేసుకోవచ్చు. అన్‌లైన్ నందు దరఖాస్తు చేసుకోవాలి. ఎస్సీ,ఎస్టీ, బిసి అభ్యర్థులు కులధృవీకరణ పత్రం ఉండాలి. వికలాంగులైనచో కుల ధృవీకరణ పత్రం, మాజీ సైనికుద్యోగుల పిల్లలైనచో ధృవీకరణపత్రం, ఎన్‌సిసి విద్యార్థులు తగు సర్టిఫికెట్లతో దరఖాస్తు చేసుకోవాలి. సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుంది. అన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మాత్రమే వెరిఫికేషన్ కొరకు కర్నూలులోని శిక్షణ కళాశాలలో హాజరుకావాలి. పుట్టినతేది, అధార్‌కార్డు, ఎస్ఎస్‌సి సర్టిఫికెట్‌లో ఒకరకంగా ఉండాలని తెలిపారు.

## ఉపాధ్యాయుల ఓటర్ల నమోదుకు రెవెన్యూ అధికారుల అడ్డంకులు



**కర్నూలురూరల్,నవంబర్3,ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల ఓటర్ల నమోదుకు రెవెన్యూ అధికారులు కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని ఎమ్మెల్సీ అభ్యర్థి బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకుడు రామశేషయ్య అన్నారు. ఉపాధ్యాయ వ్యవస్థ పై కత్తి పెట్టడం సరికాదని అధ్యాపక,ఉపాధ్యాయులకు పెట్టిన అడ్డగోలు నిబంధనలను తొలగించాలని ఆయన కోరారు.పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయుల నియోజకవర్గంలో ఓటర్ల నమోదు చాలా పేలవంగా ఉందని దీనికి ప్రధాన కారణం రెవెన్యూ అధికారులేనని ఆరోపించారు. అధ్యాపకులు,ఉపాధ్యాయులు బదిలీల కారణంగా ఒక చోటు నుంచి మరోచోటుకు బదిలీ పై వచ్చిన నేపథ్యంలో ఓటర్లుగా నమోదుకు ప్రస్తుత స్తానంలో మూడు సంవత్సరాలు పూర్తయి ఉండాలంటూ అలా లేనిచో నమోదుకు అర్హత లేదని చెప్పడం చాలా విడ్డూరమన్నారు.ఏయే చోట్ల పనిచేశారో ఉపాధ్యాయుల సర్వీసు రిజిస్టర్‌లో నమోదు అయి ఉంటుందని దాని ప్రకారమే డీఈవోలు సర్వీసు సర్టిఫికెట్ ఇచ్చినప్పటికి కనీస అవగాహన లేకుండా రెవెన్యూ అధికారులు పాత చోటు నుండి కూడా సర్వీసు సర్టిఫికెట్ కావాలంటూ మెలిక పెట్టడం శోచనీయమన్నారు.ఓటరు నమోదుకు ససేమిరాంటూ రెవెన్యూ సిబ్బంది తిరస్కరిస్తున్నారని విమర్శించారు.ఒకవైపు నమోదు గడువు సమీపించడంతో ఉపాధ్యాయులు ఆందోళనలో ఉన్నారని ఒక వైపు ఓటు నమోదు చేసుకోండి అని మరొక వైపు నమోదుకు అడ్డు తగులుతున్న వైనం జుగుప్సకరంగా ఉందన్నారు.అధికారులు ద్వంద నీతిని పక్కనపెట్టి ఓటరు నమోదుకు అవకాశం కల్పించి పోలింగ్ శాతం పెరిగేందుకు కృషి చేయాలని రామశేషయ్య సూచించారు.ఈ విషయం పై డీఆర్వోని కలిసి సమస్యను తెలుపగా ఆయన రాష్ట్ర ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయమని తెలపడంతో ఆ మేరకు ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.నాయకులు చిన్న,మౌలాలి,గోపికృష్ణ పాల్గొన్నారు.

## రామాలయంలో కార్తీక మహోత్సవ వేడుకలు

- ప్రతిరోజు కార్యక్రమాలు, హోమాలు

**నంద్యాల హాస్పటల్, నవంబరు 3, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో సంజీవనగర్‌లోని రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ అధ్వర్యంలో కార్తీక మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు సముద్రాల సూరయ్య, ప్రధాన కార్యదర్శి మధుసూధన్‌రావు, కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాస్, కోశాధికారి గురుప్రసాద్‌లు తెలిపారు. శనివారం సాయంత్రం శ్రీతులసి దామోదర కళ్యాణం, హోమంతో పాటు సోమవారం కార్తీకపౌర్ణమి సందర్భంగా సహస్ర దీపాలంకరణసేవ, జ్వాలాతోరణంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించబడును. అనంతరం అన్నదాభిషేకం, వెన్నాభిషేకం, కాశీవిశ్వేరసా ్వమివార్లకు ఉచిత లక్షభిల్వార్చనతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

## అయ్యన్నపాత్రుడి అక్రమ అరెస్టు అమానుషం

- ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**నంద్యాల హాస్పటల్, నవంబరు 3, ప్రభాతవార్త:** పోలీసులను అడ్డం పెట్టుకొని ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలకు ప్రజలకు చరమగీతం పాడేరోజు దగ్గరికి వచ్చిందని టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి బి గోవిందనాయుడు పేర్కొన్నారు. గురువారం విలేఖరుతో మాట్లాడుతూ మాజీ మంత్రి చింతకాయల అయ్యపాత్రున్ని సిఐడి పోలీసులు అరెస్టుచేయడం చట్టవిరుద్దమని పేర్కొన్నారు.మునిసిపల్ శాఖకు సంబంధించిన ప్రహారిగోడకు సిఐడికి సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి జగన్‌రెడ్డి ప్రభుత్వం కక్షసాధింపు చర్యగా పేర్కొన్నారు. టిడిపి నేతలను టార్గెట్ చేస్తు అక్రమ కేసులు బనాయించి రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు సాగనంపే రోజు త్వరలో ఉందన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్న ఐటిడిపి, టిడిపి నేతలు, కార్యకర్తలపైనే అక్రమ కేసులు పెట్టి హింసిసు ్తన్నారు. అయ్యన్నపాత్రుడికి, కుమారులు విజయ్, రాజేష్‌లకు సిఐడి పోలీసుల నుంచి ప్రాణహాని ఉందని పేర్కొన్నారు. 6 సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు మంత్రిగా పనిచేసిన అయ్యన్నపాత్రుడిని విక్షణారహితంగా అర్థరాత్రి అరెస్టు చేయడం మిక్కిలి హేయమైన చర్య అని జగన్‌మోహన్‌రెడ్డి చేసే దుర్మార్గపు పనులు ఎత్తిచూపడమే ఈయనచేసిన తప్పా అంటూ ప్రశ్నించారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ముస్లీం మైనార్టీలపై జగన్‌రెడ్డి సాధిస్తున ్న కక్షసాదింపు చర్యలకు ప్రజలు బుద్దిచెప్పడం ఖాయమన్నారు. సమావేశంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు అవార్డులు

**నంద్యాల విద్య, నవంబరు 3, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో అంతర్గతంగా దాగివున్న శక్తులను వెలుపలికి తీసి వారిలో విద్యపట్ల నేర్చుకునే స ్వభావాన్ని కనబరిచి మెలకువలు నేర్పించిన ఉమ్మడి జిల్లాలోని ఐదు మంది ఉపాధ్యాయులకు విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సత్కరించి అవార్డునందించి ప్రశంసపత్రాన్ని అందజేశారు. జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ తెలిపిన వివరాల మేరకు ఇనో ్నవేటివ్ ఐడియాస్, బుక్ అఫ్ ఆంధ్రప్రదేశ్ పుస్తకరచనలో భాగస్వామ్యం అయ్యారు. బెతంచెర్ల మండలం బుగ్గానిపల్లె ఎంపియూపి స్కూల్‌లో షెక్ నసీమున్నిసా, అస్పరి మండలం వలగంద యూపి స్కూల్‌లో పనిచేసు ్తన్న సయ్యద్ రుబినాబేగం, మిడుతూరు మండలం చెరకుచెర్ల యూపిస్కూల్‌లో పనిచేస్తున్న సరోజమ్మ, కర్నూలులోని గీతాముఖర్జీనగర్ యూపిస్కూల్‌లో పనిచేస్తున్న పద్మావతీ, కోడుమూరు మండలంలో పనిచేస్తున్న ఖాజామియాలకు రాష్ట్ర ప్రభుత్వం చీప్ గేస్టు స్టేట్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టరు శ్రీనివాసరావు, రాష్ట్ర పరీక్షల విభాగపు డైరెక్టరు దేవానంద్‌రెడ్డి, అరవిందో సొసైటి నిర్వాహకులు సిమ్మి మహాజన్ చేతుల మీదుగా ఈఅవార్డులను, ప్రశంసపత్రాలు అందుకున్నారు. జిల్లాకు ఈ అవార్డులు కార్యక్రమాలు రావడం చాల ఆనందవిషయమని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి అరెస్టును ఖండిస్తున్నాం : తెదేపా

**వెల్దుర్తి,నవంబర్3,ప్రభాతవార్త :** తెదేపా సీనియర్ నాయకులు,మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిని వైకాపా ప్రభుత్వం అరెస్టు చేయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయంలో గురువారం ఆయన మండల తెదేపా నాయకులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బలరాంగౌడ్ మాట్లాడుతూ బిసిలను అణచివేసేందుకే వైకాపా ప్రభుత్వం ఇలాంటి కుట్రలకు పాల్పడుతుందన్నారు.భూకబ్జాలపై మాట్లాడినందుకే ఆయనపై ప్రభుత్వం కక్ష కట్టి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి అర్దరాత్రి అరెస్టు చేయడం చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అనే ప్రశ్న వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా ప్రధాన కార్యదర్శి రామచంద్రనాయుడు,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,మాజీ జడ్పీటిసి ఐజయ్య,ఎర్రబజారు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళికాంబ(కాలమ్మ)దేవాలయానికి స్థలం విరాళం

**కల్లూరు,నవంబర్3,ప్రభాతవార్త:** కల్లూరులో వెలసిన కాళికాంబ(కాలమ్మ)దేవాలయానికి బుసప్ప గారి మనువళ్లు నాగేంద్రమ్మ గారి కుమారులైన శ్రీ సగిరె రమేష్,శ్రీ సగిరె ప్రేమ్‌కుమారులు దాదాపు సెంటు స్థలాన్ని గురువారం కల్లూరు పెద్ద సమక్షంలో శ్రీ కాళికాంబ దేవాయాలనికి విరాళంగా ఇచ్చారు.శ్రీ సగిరె ప్రేమ్‌కుమార్‌ని కల్లూరు ప్రముఖులు శాలువ,పూలమాలతో సత్కరించి ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కల్లూరు గ్రామపెద్దలు ఎస్.పి.రామకృష్ణ,జి.చంద్రశేఖరప్ప,సంపతి లక్ష్మిరెడ్డి,గొల్ల వెంకటేశ్వర్లు,బి.ఈరన్న,మీసాల దేవదానం,తిమ్మన్న,కురువ చిన్నశేషన్న,మీసాల శివరామ్,బాలకృష్ణాచారి,రఘు ఆచారి,శ్రీను,శేషు,రమణ,అక్కేం విశ్వనాథం,శ్రీ మాత మారెమ్మ భజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రల ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేయండి

**వెల్దుర్తి,నవంబర్3,ప్రభాతవార్త :** పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను పారదర్శకంగా చేయాలని రాష్ట్ర తెదేపా ప్రొఫెషనల్ ఉపాధ్యక్షులు జశ్వంత్‌కుమార్,కర్నూలు పార్లమెంట్ తెదేపా ప్రధాన కార్యదర్శి ఎల్వీ ప్రసాద్ అన్నారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌తో కలిసి వారు డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మాట్లాడారు.ఓటర్ల నమోదు చేసుకున్న పట్టభద్రుల ధరఖాస్తుతో పాటు జతపరచిన ధృవపత్రాల వెరిఫికేషన్ నిబంధనల ప్రకారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల తెదేపా నాయకులు రామచంద్రనాయుడు,అల్లుగుండు శివ,మండల తెలుగు యువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,నాయకులు మాజీ జడ్పీటిసి ఐజయ్య,ఎర్రబజారు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ కరువుకు పాలకులే కారణం

- నవంబరు 16న విజయవాడలో సత్యాగ్రహ్ దీక్ష

**నంద్యాల విద్య, నవంబరు 3, ప్రభాతవార్త:** రాయలసీమ సమస్యలు పరిష్కరించాలని శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలుచేయాలని పాలకులపై వత్తిడి తేచ్చేందుకు కలిసికట్టుగా ఉద్యమ పోరాటం చేద్దామని అందుకు సంసిద్దమై ఉండాలని రాయలసీమ సాగునీటి సంఘం అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని పలు ప్రాంతాలతో పాటు యాళ్లూరు, జిల్లెల, గోస్పాడు, కానాలలో పర్యటించి ప్రజలను, రైతులను చైతన ్యవంతులను చేశారు. రాజకీయ నాయకుల స్వార్థం వల్ల రాయలసీమ దశాబ్దాలుగా వెనకబడి ఉందన్నారు. 1937 నవంబరు 16న శ్రీబాగ్ ఒడంబడిక జరిగినా రాయలసీమకు అన్యాయం జరుగుతుందన్నారు. 90 సంవత ్సరాలుగా శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలుచేయకుండా పాలకులు నిర్లక్ష్యం వహించడం, రాయలసీమ వెనకబాటుకు కారణమన్నారు. కర్నూలులో హైకోర్టు అంటూ ఊరిస్తు అచరణలో అమలుచేయడం లేదని విమరి ్శంచారు. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం కడప ఉక్కు కర్మాగారం, జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం రాయలసీమలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే రాయలసీమ సత్యాగ్రహ్ దీక్షకు అధికసంఖ్యలో తరలిరావాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంఓ అయా గ్రామాల రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రం విడుదల

**తుగ్గలి,నవంబరు 3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలోని ఎంపిడిఓ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కరపత్రాలను తుగ్గలి తహశీల్దార్ రవి,ఎస్ఐ మల్లికార్జున,తుగ్గలి నాగేంద్ర సతీమణి,మాజీ జడ్‌పిటిసి సభ్యులు కె వరలక్ష్మి,పత్తికొండ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి కుమారుడు స్థానిక సీనియర్ వైసిపి నాయకుడు శ్రీనివాసులురెడ్డి,యువ నాయకుడు శేఖర్‌రెడ్డిల సమక్షంలో వారి చేతుల మీదుగా ఏపి ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ విడుదల చేశారు. ఈ నెల 10న జరగబోయే బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ సభకు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించాడు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవ సభకు అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎంఆర్‌పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సతీష్,ఎమ్మార్పీఎస్ఎస్ జిల్లా కార్యదర్శి మద్దిలేటి, డివిజన్ అధ్యక్షుడు రామాంజ నేయులు, మండల కార్యదర్శి రాజు,ప్రోగ్రాం కోఆర్డినేటర్ గిడ్డయ్యతో పాటు మరింత మంది పాల్గొన్నారు.

## కక్ష్యసాధింపులో భాగమే అయ్యన్నపాత్రుడు అరెస్టు

**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టు వైసిపి ప్రభుత్వ కక్ష్యసాధింపులో భాగమేనని తెదేపా నాయకులు బత్తిన వెంకట్రాముడు,మనోహర్ చౌదరి,అశోక్‌కుమార్‌లు అన్నారు. గురువారం టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంకుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక కార్యాలయంలో నిరసన కార్యక్రమం చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్టు కక్ష్యసాధింపులో భాగమేనని జగన్ ముఖ్యమంత్రిలా కాకుండ రాక్షసుడిలా వ్యవహరిస్తున్నారని విమరి ్శంచారు. గోడలు దూకి,తలుపులు బద్దలుగొట్టి మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు,ఆయన కుమారుడిని అరెస్టు చేయడం దారుణమన్నారు. చింతకాయల విజయ్‌పై కేసు విషయంలో సిఐడి విధానాలను కోర్టు తప్పు పట్టినా పోలీసులు మారలేదని ధ్వజమెత్తారు. ఈకార్యక్రమంలో నాయకులు పాలేగార్ రామానాయుడు,ఎర్రగుడి వెంకటస్వామి, సోమ్లానాయక్,చంద్రన్న,బాలన్న,ఈశ్వరప్ప,బత్తిన లోకనాథ్,కాకర్ల లక్ష్మినారాయణ, గుడిసె నరసింహులు, కడవల సుధాకర్,తిప్పన్న,దాదావలి, రాజు,మునినాయుడు, అశోక్,పెద్దరంగన్న, మోహన్, చక్రినాయక్,శ్రీనివాసులుగౌడ్,రామిరెడ్డి,భాస్కర్‌రెడ్డి,సింగం శీను,మీరాహుసేన్ తదితరులున్నారు.

## నూతన అంగన్‌వాడి కేంద్రానికి భూమిపూజ

**దేవనకొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో నాడు-నేడు పనుల కింద మంజూరు అయిన రెండు అంగన్‌వాడి కేంద్రాలకు గురువారం గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్,మండల ఎంపిపి భర్త దాసరి లుముంబాలు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీఠ వేసిందన్నారు. అద్దెభవనాల్లో నిర్వహిస్తున్న అంగన్‌వాడి కేంద్రాలకు మౌలిక వసతుల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి అంగన్‌వాడి కేంద్రాలను మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ భర్త బెల్ ఈరన్న,ఎంపిటిసి నామాల శ్రీనివాసులు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమిత్ర,మరియు అంగన్‌వాడి టీచర్లు,వైసిపి కార్యకర్తలు,దుమ్ము హనుమంతు,వాల్మీకి రాఘవేంద్ర,చంటి పాల్గొన్నారు.

## శబరిమలై బయలుదేరిన అయ్యప్ప మాలధారులు

**ఆదోనిటౌన్, నవంబర్03, ప్రభాతవార్త ;** ఆదోనిలోని మండిగిరి మున్సిపల్ కాలనీలో వెలిసిన శ్రీ మణికంఠ అయ్యప్పస్వామి దేవాలయం నుంచి గురుస్వామి దేవేంద్ర, గురుస్వామి అంపాల వెంకటేశులు ఆధ్వర్యంలో గురువారం తెల్లవారుజామున ఆలయంలో పడిపూజ నిర్వహించారు. 12 మందితో ఆదోని నుంచి శబరిమలై వరకు కర్ణాటక, తమిళనాడు, కేరళ ప్రాంతాల నుంచి కాలినడకన మహాపాద యాత్ర (మహాపాదం) 28 రోజులపాటు ఈ యాత్ర జరుగుతుందన్నారు. అనంతరం శబరిమలైలో వెలిసిన అయ్యప్పస్వామి సన్నిధానం చేరుకుని స్వామివారి దివ్య దర్శనం జరుగుతుందని గురుస్వామి దేవేంద్ర తెలిపారు. ఈ యాత్రలో గురుస్వామి సూరి, గురుస్వామి శ్రీకాంత్, మహేంద్ర, ప్రతాప్, బాబు, మహేష్, జగదీష్, కళ్యాణ్, శంకర్, నాని, కిరణ్, విజయ్ స్వాములు బయలు దేరారు.

## గూళ్యంలో పిచ్చికుక్క వీరవిహారం

**హాలహర్వి,నవంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో పిచ్చికుక్క వీరతాండం ఆడుతూ 16మందిని గాయపరిచినట్లు ఆ గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత కొన్ని రోజుల నుండి గ్రామంలో వీధివిధినా పిచ్చికుక్క తిరుగుతూ ఎవరిని పడితే వారిని గాయపరుస్తూ ప్రజల్ని,ఆయా కాలనీవాసులను భయాందోళనకు గురి చేస్తుందని కావున దీనిపై అధికారులు స్పందించి ఆ కుక్కను పట్టుకుని పోవాలని గాయపరిచిన వ్యక్తులకు వైద్యాధికారులు మెరుగైనా చికిత్స ఇవ్వాలని ఆ గ్రామస్తులు ఆరోపించారు.

## 7న మోటార్ సైకిళ్ల వేలంపాటలు

**ఆదోనిటౌన్, నవంబర్03, ప్రభాతవార్త ;** ఈనెల 7వ తేదీన ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సబ్ డివిజన్‌లోని పోలీస్ స్టేషన్‌లలో ఎక్సైజ్ కేసుల్లో సీజ్ చేసిన మోటార్ సైకిళ్లకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు డీయస్పీ వినోద్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 338 వాహనాలు పట్టుబడగా, అందులో 12 ఫోర్ వీలర్స్, 20 త్రీ వీలర్స్ మరియు 306 టూ వీలర్స్ ఉన్నాయని చెప్పారు. ఆసక్తిగల వారు వేలంపాటల్లో పాల్గొనాలన్నారు. నిబంధనల ప్రకారం వేలం పాటల్లో పాల్గొనాలని సూచించారు.

## ఈ పంటలపై ఫిర్యాదులు ఉంటే తెలియజేయండి

- వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి

**గడివేముల, నవంబర్03, ప్రభాతవార్త ;** మండలంలోని గడిగరేవుల, తిరుపాడు, దుర్వేసి, కొరటమద్ది గ్రామాల్లో వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారంనాడు రైతులతో గ్రామసభలు నిర్వహించారు. ఈ పంట నమోదులో ఏవైనా ఫిర్యాదులు ఉంటే శుక్రవారం చివరిరోజు అని చెప్పారు. రైతులు ఫిర్యాదు రూపంలో ఇస్తే అవి కూడా అధికారులకు తెలియజేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. అలాగే 2022 ఖరీఫ్ సీజన్‌లో నమోదు అయినటువంటి రైతుల జాబితా, పంట ఖాతా నంబర్, సర్వేనంబర్, నీటి సరళి, వీటన్నిటిపైన రైతులకు జాబితాను చదివి వినిపించామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పోలీసులు వైసీపీ ప్రభుత్వానికి కార్యకర్తల్లాగా వ్యవహరిస్తున్నారు

- టీడీపీ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్

**కౌతాళం, నవంబర్03, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని పోలీసులు వైసీపీ ప్రభుత్వానికి కార్యకర్తల్లాగా వ్యవహరిస్తున్నారని టీడీపీ రాష్ట్ర రైతుసంఘం ప్రధాన కార్యదర్శి అడివప్పగౌడ్ పేర్కొన్నారు. టీడీపీ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడిని అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణమమని, అరెస్టు నిరసిస్తూ గురువారం పార్టీ నాయకులు నిరసన తెలియజేశారు. అయ్యన్నపాత్రుడిది ఎలాంటి తప్పు లేనప్పటికీ తెల్లవారుజామున మూడు గంటలకు పోలీసులు ఇంటికి వెళ్లి అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఇంతకు రాష్ట్రంలో పోలీసు యంత్రాంగం ప్రజాస్వామ్యపద్ధతిలో పనిచేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇంతకు వీళ్లు పోలీసులా లేక వైసీపీ పార్టీ కార్యకర్తలా అనేది తెలియడం లేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ప్రభుత్వం చేసే పనులన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బసవరాజ్‌గౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చేతకాని ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

- అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్ దారుణం

**కౌతాళం, నవంబర్03, ప్రభాతవార్త ;** చేతకాని ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని, టీడీపీ సీనియర్ నాయకుడు అయ్యన్నపాత్రుడు అక్రమ అరెస్ట్ దారుణమని మంత్రాలయం టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని గోతులదొడ్డి గ్రామంలోని తన నివాసంలో అయ్యన్నపాత్రుడు అరెస్టుకు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అభివృద్ధి చేతకాదన్నారు. ఇలాంటి పనులను చేస్తాడని, ప్రశ్నిస్తే కేసులా అని ప్రశ్నించారు. 14 నెలలు జైలు కూడు తిన్న నువ్వు, అభివృద్ధి చేయడంగాక ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా ఇంట్లో దూరి అరెస్టు చేయడం చేతకాని తనమేనని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి అక్రమ బుద్ధి మరోసారి కూడా రుజువు చేశావని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారన్నారు. పోలీసు వ్యవస్థను అడ్డుగోలుగా పెట్టుకొని నీ పైశాచిక ఆనందాన్ని అనుభవిస్తూ, ప్రజల గోడు మరియు అభివృద్ధి నీకు వద్దు అని, అధికారం శాశ్వతంకాదని, అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన సమయం అని చెప్పారు. లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు గోవిందు, త్రిమూర్తులు, నగేష్, భీమయ్య, శీనప్పశెట్టి, సిద్ధయ్య, మణి, యంకోబా తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదును సద్వినియోగం చేసకొండి

**గూడూరు, నవంబర్ 3, (ప్రభాతవార్త):** త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అర్హులైన పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని గూడూరు తాహశీల్దార్ శివరాముడు తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాలలో ఎంఎమ్మెల్సీ ఎన్నికల ఓటు నమోదుపై విద్యార్థులతో తాహశీల్దార్ మాట్లాడారు. ఓటర్ నమోదు కార్యక్రమం ఈ నెల 7వ తేది చివరి రోజు అని ఈ అవకాశాన్ని పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్వోలు జయరాముడు, తిమ్మన్నలు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న వాలంటరీ సురేష్‌బాబు



మొబైల్‌ఫోన్‌ను సిఐకి అందచేస్తున్న వాలంటరీ

**పత్తికొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు-2 సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న వాలంటరీ ఎం సురేష్‌బాబు తన నిజాయితీని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే గురువారం ఉదయం 9గంటలకు గుత్తి బైపాస్ పెట్రోల్ బంకు దగ్గర వివో ప్రో5జి మొబైల్ వాలంటరీ సురేష్‌బాబుకు దొరకడం జరిగింది. దొరికిన వెంటనే సురేష్‌బాబు మహిళా సంరక్షణ కార్యదర్శి మంజువాణికి సమాచారం ఇవ్వడం జరిగింది. ఆమె పత్తికొండ పోలీస్‌స్టేషన్‌లో సిఐకి హ్యాదవర్ చేయమని చెప్పడంతో ఆమె చెప్పిన విధంగానే వాలంటరీ సురేష్‌బాబు సిఐకి మొబైల్ ఫోన్‌ను హ్యాండవర్ చేసి తన నిజాయితీని చాటుకున్నాడు. దీంతో సిఐతో పాటు పలువురు వాలంటరీని అభినందించారు.

# యువనాయకుడిని కోల్పోవడం బాధాకరం- మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధిరెడ్డి



**బనగానపల్లె,నవంబర్3,ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే బిజ్జం పార్థసారధిరెడ్డి అవుకుకు చేరుకుని చల్లా భగీరథరెడ్డి భౌతికకాయానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక యువనాయకుడిని కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఎంతో భవిష్యత్ ఉన్న నాయకుడు అకాల మృతి నన్ను ఎంతగానో కలిచివేసిందని బిజ్జం పేర్కొన్నారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో తండ్రి,కొడుకు మృతి చెందడం బాధాకరమన్నారు. నివాళులర్పించిన అనంతరం భగీరథరెడ్డి సతీమణి శ్రీలక్ష్మిని ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజ్జం వెంట కునుకుంట్ల గూడాల ప్రతాప్‌రెడ్డి,గూడాల మురళీధర్‌రెడ్డి,భక్తవత్సలరెడ్డి,మారం భాస్కర్‌రెడ్డిలు ఉన్నారు.

# ఉపాధ్యాయులు బదిలీలు ఉంటాయా.. ఉండవా ? తేల్చాలి



సమావేశములో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి

**కోవెలకుంట్ల,నవంబరు 3,ప్రభాతవార్త :** ఎపి ఉపాద్యాయుల బదిలీలు అసలు ఉంటాయా?ఉండవా? తేల్చాలని యస్‌టియు నంద్యాల జిల్లా ప్రదాన కార్యదరి్వ అజాంబేగ్ అన్నారు. పశ్చిమ రాయలసీమ శాసమండలి సభ్యుల ఓటరు నమోదు పరిశీలనలో బాగంగా కోవెలకుంట్ల ఎస్‌టియు ప్రాంతాయ కార్యాలయము అయన ఉపాద్యాయులతో సమీక్ష జరిపారు. ఇందులో దొర్నిపాడు, సంజామల, ఉయ్యాలవాడ, కోవెలకుంట్ల మండలాలకు చెందిన ఉపాద్యాయులతో పాటు సీనియర్ నాయకులు వై.వెంకటరామిరెడ్డిగుంగుల వెంటక శివప్రసాదరెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్బముగా జిల్లా కార్యదర్వి మాట్లాడుతూ ఉపాద్యాయులు విద్యా సంవత్సరము అరంభము నుండి బదిలీల కొరకు ఎదురుచూస్తున్నారు. కాని ప్రభుత్వం అప్పుడు,ఇప్పుడు, అంటు సాగదీస్తుండటముతో ఉపాద్యాలయులలు నిరాశ నిస్సహకు లోనైవుతున్నారు. దీని ప్రభావము అటు విద్యార్థుల పైన చూపుతుందని అవేదన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రభుత్వం 200మంది ఉపాద్యాయుల పలుకుబడి బదలీకి పూనుకున్నట్లు సమాచారము. అదే గనుక జరిగితే ఎస్‌టియు సంఘ పక్షాన ఈ అక్రమ బదిలీలను అడ్డుకోవడానికి మరో మారు భారీ ఉద్యమా నిక ఉపాద్యాలయులంతా సిద్దం అవుతారన్నారు. జివినారాయణరెడ్డి కె.వెంకటేశ్వరరెడ్డి,బి.రవీంద్రారెడ్డి ,అర్ వేణుగో పాల్,జే.నాగేశ్వర రావు, మూర్తి,గిరీష్, ఇమ్రాన్,బివి.సుబ్బారెడ్డి, హరిబాబు, శంకరయ్య నాయక్,రఘునాదరెడ్డిసుదాకరరెడ్డి పాల్గొన్నారు.

# 7వ తేదీలోపు పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలి



ఉపాధ్యాయులు,నిరుద్యోగులతో మాట్లాడుతున్న నాయకులు

**హొళగుంద,నవంబరు 3,ప్రభాతవార్త :** పట్టభద్రులు తమ ఓటు హక్కును నవంబరు 7వ తేదీలోపు నమోదు చేసుకోవాలని పిడిఎఫ్ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ ్యర్థి కత్తి నరసింహారెడ్డిలు అన్నారు. గురువారం మండల కేంద్రమైన హొళగుందలో ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యదర్శి జి రంగన్న,సిపిఐ మాజీ నాయకులు భూపేష్,సిపిఐ మండల ప్రధాన కార్యదర్శి రామాంజిల ఆద్వర్యంలో ఉపాధ్యాయులు, నిరుద్యోగులను కలిసి మార్చిలో జరగబోయే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును వేసేందుకై ముందుగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు వేసేందుకై ముందుగా ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సిన భాద్యత మనందరిపై ఉందన్నారు. 2023 మార్చిలో జరుగనున్న పశ్చిమ,రాయలసీమ పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉన్నందున ఈ ఎన్నికలను ధనికులకు, సామాన్యులకు,సేవా పనులకు మరియు దోపిడిదారులకు, పార్టీల పెత్తందారులకు మద్య జరుగనున్న ఎన్నికలన్నారు. నిరుద్యోగ,ఉపా ధ్యాయ సమస్యల పరిష్కారం పట్లఅహర్నిషలు పాలక ప్రభుత్వాలపై ప్రశ్నించేవామపక్షాల గొంతుకలైనటువంటి వామపక్షాలు బలపరుస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజు,కత్తినరసింమారెడ్డిలను గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,మండల కార్యదర్శి సతీష్

# ప్రభుత్వ అనుమతులు లేకుండా చెరువులను ఉపయోగించరాదు



తహశిల్దార్‌కు వివరాలు తెలియజేస్తున్న మత్స్యశాఖ అధికారులు

**మంత్రాలయం,నవంబర్ 3,ప్రభాతవార్త:** ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా రైతులు ఆక్వాకల్చర్ చెరువులను ఉపయోగించరాదని జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు అన్నారు. గురవారం స్థానిక తహశిల్దార్ కార్యాలయంలో ఆక్వాకల్చర్ చెరువులను రిజిస్ట్రేషన్ చేసుకునే అంశంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపి రాష్ట్ర ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ 2020 ప్రకారం ఆక్వాకల్చర్ చెరువులను తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఆక్వారైతులు సరైన దృ వపత్రాలతో ఆయా గ్రామాల సచివాలయాల్లోని డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఎకరాకు రూ.1000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ధరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో గ్రామ మత్స్యశాఖ సహాయకులు, సంబంధిత అధికారులు పరిశీలించి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ మంజూరు చేస్తారన్నారు. మండలస్థాయి కమిటీకి తహశిల్దార్ ఛైర్మెన్‌గా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్‌చంద్రశేఖర్, ఇండస్ట్రియల్ ప్రమోటింగ్ అధికారి శివకుమార్,ఏఓ గణేష్,జూనియర్ అసిస్టెంట్ నాగరాజాచార్,ఫారెస్ట్ సెక్షన్ అధికారి మణిధర్‌నాయుడు,ఉసేన్‌బి, శ్రీనివాసులు,రైతులు సయ్యద్ ఖలీద్ భాష ఖాద్రి,సయ్యద్ తలహ ఖాద్రి,సయ్యద్ తాహెర్ ఖాద్రి పాల్గొన్నారు.

# కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్లు జారీ చేయాలని ఆదేశాలిచ్చిన సిఎంకు కృతజ్ఞతలు



మాట్లాడుతున్న భాగ్యమ్మ,రఘురాం

**పెద్దకడుబూరు,నవంబరు 3,ప్రభాతవార్త :** మాదాసి-మాదారి కురువ కులస్తులకు ఎస్‌సి సర్టిఫికేట్లు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ఖాదీ మరి విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు చైర్మన్ భాగ్యమ్మ,పెద్దకడుబూరు మాజీ ఎంపి డి రఘురాంలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ కురువ కులస్తులు దశాబ్దాలుగా అనేక పోరాటాలు చేశారని వారి భాదలను అర ్థం చేసుకుని సిఎం జగన్ ప్రత్యేకంగా ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర కురువ కులస్తులకు సిఎం జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చినందుకు కురువ కులస్తుల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కురువ కులస్తులకు రాజకీయంగా ఎమ్మెల్యేలు,ఎంపిలు మరియు మంత్రి పదవులు ఇచ్చిన ఘనత వైసిపి పార్టీకే దక్కుతుందన్నారు. కురువ కులస్తుల చిరకాల స్వప్నం నెరవేర్చిన సిఎం జగన్‌కి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురువలు అండగా ఉంటారని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కొరకు రూ.50లక్షల పనులకు భూమి పూజ



**కర్నూలురూరల్,నవంబర్3,ప్రభాతవార్త:** గార్గేయపురం గ్రామంలోని ఎంపియుపీ ప్రాథమిక పాఠశాలలో మరియు గ్రామంలోని బీసీ కాలనీలోని డీఈపీఈపీ పాఠశాలల అభివృద్ధి కొరకు నాడు-నేడు పథకం కింద ఒక పాఠశాలకు దాదాపు రూ.24లక్షల నిధులతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం మరియు మరొక పాఠశాల స్కూల్ ప్రహరిగోడ నిర్మాణానికి మరియు స్కూల్ మరమ్మతుల కోసం దాదాపుగా రూ.19.50లక్షలతో చేపట్టబోయే పనులకు గురువారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ భూమి పూజ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ ప్రభుత్వ పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యార్థిని,విద్యార్థులతో సరదాగా కాసేపు ముచ్చటించి అమ్మఒడి అందుకోని విద్యార్థులు ఎవరైనా ఉన్నారా లేక మీకు మధ్యాహ్న భోజనం సరిగా అందుతుందా,పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని విద్యార్థులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆయన క్లాస్‌లలో ఎవరు ప్రతిభ కనబరిచే విద్యార్థులని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ స్కూల్‌లోని విద్యార్థిని,విద్యార్థులు చక్కగా చదువుకుని ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఏసేపు,సురేష్,ఎల్ల నాగిరెడ్డి,మాబాషా,దస్తగిరి,రవిశాస్త్రి,అమర్‌నాథ్‌రెడ్డి,రామనాథరెడ్డి,గోపాల్‌రెడ్డి మరియు గార్గేయపురం పంచాయతీ సె క్రటరీ పురుషోత్తం,గార్గేయపురం వీఆర్వోలు,గ్రామ సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

# వివేకానంద హత్య కేసు పై షర్మిలా వాంగ్మూలాన్ని దారి మళ్లించేందుకే అయ్యన్నపాత్రుడి అరెస్ట్



మాట్లాడుతున్న వలసల రామకృష్ణ

**బేతంచెర్ల,నవంబర్3,ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు పై ఢిల్లీలో సీబీఐకి వైఎస్ షర్మిలా ఇచ్చిన వాంగ్మూల విషయాన్ని దారి మళ్లించేందుకు టీడీపీ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడిని అరెస్ట్ చేశారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వలసల రామకృష్ణ,డోన్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మారం సుబ్బారెడ్డి అన్నారు. గురువారం బేతంచెర్ల పట్టణంలోని 14వ వార్డు నందు టీడీపీ నాయకుడు మేకల నాగరాజు,మండల కన్వీనర్ యల్ల నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన బాదుడే బాదుడు కార్యక్రమానికి వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో ప్రభుత్వ పెద్దల హస్తముందని స్వయనా ముఖ్యమంత్రి చెల్లెలు వైఎస్ షర్మిల వాంగ్ములం ఇవ్వడంతోనే టీడీపీ నాయకడు చింతకాయల అయ్యన్నపాత్రుడిని అరెస్ట్ చేశారని వారన్నారు. రాష్ట్రంలో పోలీసుల పాలన కొనసాగుతుందని వారన్నారు. ఈ రాష్ట్రంలో బీసీలకు రక్షణలేకుండా పోయిందని ఎన్ని విధాలుగా ప్రభుత్వం ప్రయత్నించినా రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా ప్రజలే బుద్ది చెబుతారని వారన్నారు. అనంతరం ప్రభుత్వం ధరల రూపంలో ప్రజల పై మోపుతున్న భారాలను కక్షసాధింపు విధానాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు షేక్షావలి చౌదరి,తిరుమలేష్ చౌదరి,రూబెన్,గోవిందు,సలీంద్రం శ్రీనివాస్‌యాదవ్,అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యన్నపాత్రుడి అరెస్టు అన్యాయం


– సిఐడిని అడ్డం పెట్టుకుని అరెస్టు చేయడం దారుణం

– టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ



**ఆదోని,నవంబరు 3,ప్రభాతవార్త :** సిఐడిని అడ్డం పెట్టుకుని అయ్యన్నపాత్రుడిని అరెస్టు చేయడం అన్యాయం, దారుణమని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ మండిపడ్డారు. గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఆస్తులు,మైనింగ్ కబ్జాలకు అడ్డంకిగా ఉన్నారని అయ్యన్నపాత్రుడి కుటుంబంపై జగన్‌మోహన్‌రెడ్డి దాడులు చేయించి దుష్ప్రచారాలు చేయిస్తున్నారన్నారు. ఇప్పటికే ఉత్తరాంధ్రలో 41వేల కోట్లు విలువగల ఆస్తులను కబ్జా చేశారన్నారు. అయ్యన్న పాత్రుడు అరెస్టు తీరు ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను అయ్యన్నపాత్రుడు ఎత్తి చూపారన్న కారణంతోనే సిఐడి పోలీసులు ఆయనను వేధిస్తున్నారని తెలిపారు. మాజీ మంత్రి,బిసి నేత అయ్యన్నపాత్రుడును అరెస్టు చేసే పద్దతి ఇదేనా..? అది ప్రజా నాయకుడు ఉన్న గృహమా..?లేక సంఘవిద్రోహ శక్తులు నక్కి ఉన్న గృహమా..?సిఐడి పోలీసులు ఎందుకు అత్యుత్సాహం చూపిస్తున్నారంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దొంగలు ఏ విధంగా అయితే పగలంతా రెక్కీ నిర్వహించి రాత్రి పూట గోడలు దూకి తలుపులు బద్దలు కొడతారో అచ్చం వారి పద్దతులను సిఐడి పోలీసులు అనుసరిస్తున్నారని విమర్శించారు. అర్థరాత్రి సమయాల్లో దౌర్జన్యంగా ఇళ్లలోకి చొరబడితే వారు దొంగలో..సిఐడి పోలీసులో..తేల్చుకోలేని పరిస్థితులు రాష్ట్రంలో నెలకొని ఉన్నాయన్నారు. ప్రశ్నించే బిసి నేతలను లక్ష్యంగా చేసుకుని వైసిపి ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు,అరెస్టులకు పాల్పడుతోందని అందులో భాగమే అయ్యన్నపాత్రుడు అరెస్టు అని అన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ అరాచకాలు శృతిమించిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రజలు,బిసిలు తిరగబడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని కృష్ణమ్మ అన్నారు.

# అయ్యా జగన్‌రెడ్డి బిసిలంటే మీకెందుకంత కక్ష



బిసి నాయకుల అరెస్టును ఖండిస్తు నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

**కర్నూలు న్యూసిటి, నవంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్రంలో బిసి లంటే ఎంతో చిన్నచూపని, వారిపై కక్ష ఉందని ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి నాయకులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి, టిజి భరత్, గౌరు చరితారెడ్డిలు ఆరోపించారు. అర్థరాత్రి టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల అయ్యన్నపాత్రుడు వారి కుమారున్ని పోలీసులు అరెస్టుచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు స్థానిక విశ్వేశ్వరయ్య సర్కిల్ నందు పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ జగన్‌రెడ్డి బిసిలను కేవలం తన ఓటు బ్యాంకుగానే పరిగణిస్తారని ఎన్నికల్లో వారి వల్ల లబ్దిపొంది ప్రస్తుతం వారిని అణిచివేస్తున్నారని విమర్శించారు. టిడిపి బిసిల పార్టీ అని అందుకే టిడిపి పార్టీకి చెందిన బిసి నాయకులను జగన్‌మోహన్‌రెడ్డి టార్గెట్ చేసి మరి అరెస్టులు చేయిస్తున్నారు. గతంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచె ్చన్నాయుడు, కొల్లు రవీంద్ర, యనమల రామకృష్ణుడు వంటి వారి అరెస్టు ఇందుకు నిదర్శనమన్నారు. అందుకే రాష్ట్రంలోని బిసిలకు ఒకటే విజ్ఞప్తి రాబోయే ఎన్నికల్లో బిసిలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకొని అనంతరం వారిని అణగతొక్కుతున్న జగన్ ప్రభుత్వానికి తప్పక బుద్ది చెప్పాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేంద్రకుమార్, సోమిశెట్టి నవీన్, నందిమధు,బజారన్న, రాజుయాదవ్,పిజి గోపినాధ్, చంద్రకాంత్, పేరుకు పురుశోత్తమ్‌రెడ్డి, ప్రభాకర్‌యాదవ్, ఎస్ అబ్బాస్,హనుమంతరావు చౌదరి,సత్రం రామకృష్ణుడు, పార్వతమ్మ,నరసింహులు, బాబురావు, చంద్రబాయి, ఆర్ సుశీలమ్మ, అదిత్యారెడ్డి,బాల వెంకటేశ్వర్‌రెడ్డి, పి చిన్నమారెన్న, నాగేశ్వర్‌రావు చౌదరి, పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు చేసుకోండి

**వెలుగోడు,నవంబరు3,ప్రభాతవార్త :** వెలుగోడు మండలంలో అర్హులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఎంఎల్‌సీ ఎన్నికల సంబంధించి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసులు గురువారం పేర్కొన్నారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకోవడానికి నవంబరు 7వతేది చివరి గడపు అన్నారు. కావున అర్హులైన పట్టభద్రులు ఫారం-18, ఉపాధ్యాయులు ఫారం-19 ద్వారా అన్‌లైన్‌లో గాని అప్లికేషన్ నింపి కార్యాలయంలో అందజేసిన ఓటు నమోదు చేయడం జరుగుతుందన్నారు. గడుపు చివరి వరకు ఉండకుండా వెంటనే నమోదు చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కోసం కార్యాలయంలో సంప్రదించాలన్నారు. గురువారం నాటికి వెలుగోడు మండలంలోని పట్టభద్రులు 1402 మంది నమోదు చేసుకోగా రెవెన్యూ సిబ్బంది వెరిఫైడ్ చేసి 852 ను అప్రూవల్ చేయడం జరిగిందన్నారు.

# తరిగోపుల రోడ్డుకు మహర్ధశ



తరిగోపుల గ్రామానికి తారురోడ్డు వేస్తున్న ద ృశ్యం

**జూపాడుబంగ్లా , నవంబర్ 3 ప్రభాతవార్త :** తరిగోపుల రోడ్డుకు మహర్థశ వచ్చింది. రూ.80 లక్షలతో రోడ్డు ప నులు చురుకుగా సాగుతున్నాయి. టిడిపి హయంలో రోడ్డు నిర్మాణం కోసం పుస్కర నిధులు మంజూరు చేసిం ది. అయితే ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ పను లు చేయకుండా చేతులేత్తాశారు. అయితే గత రెండేళ్ళ క్రి తం ప్రభుత్వం ప్లెయిన్ నిధులు కింద మరోసారి రూ.80 లక్షలు మంజూరు చేయడం జరిగింది. ఎమ్మెల్యే ఆర్థర్ రో డ్డు నిర్మాణం కోసం అప్పట్లో భూమి పూజ కూడా చేయడంతో కాంట్రాక్టర్ వెంటనే పాత రోడ్డును పెకిలించి వేశారు. అప్పట్లో రోడ్డుపై అక్కడక్కడ కల్వర్టుల నిర్మాణం పనులు ప్రారంబించిన కాంట్రాక్టర్ నిధులులేమి కారణంగా పనులను అర్థాంతరంగా నిలిపివేశారు. దీంతో రెండేళ్ళుగా వాహనఛోదకులు, రైతులకు రోడ్డు పై ప్రయాణం నరకంగా మారింది. ఇటు ఎమ్మెల్యే అటు ప్రజా సంఘాల నాయకులు, అధికారులపై ఒత్తిడి తీసుకుని రావడంతో వారు కాంట్రాక్టర్‌ను ఒ ప్పించి ఎట్టకేలకు గురువారం తారు రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. ఈ పనులను పిఆర్ డిఈ డ్యానిబాబు, ఏఈ బషీర్, నాగభూషణం, వైకాపా నాయకులు బాలస్వామి,కార్యదర్శి, సిపిఐ నాయకులు రమేష్ పరిశీలించారు. రహదారి నిర్మాణం పనులు చేపట్టడంతో రెండేళ్ల తరువాత తమ గ్రామానికి మంచి రోజలొచ్చాయని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు అరెస్టు దుర్మార్గం



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న తెదేపా నాయకులు

**తుగ్గలి,నవంబరు 3,ప్రభాతవార్త :** టిడిపి మాజీమంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అరెస్టు చాలా దుర్మార్గమని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు,మాజీ మండల ఉపాధ్యక్షుడు చంద్రన్నలు తీవ్రంగా ఖండిం చారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలి లోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నియోజకవర్గ ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు టిడిపి పార్టీ మండల కమిటీ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి ఇంటికి పోలీసులు అర్థరాత్రి వెళ్లి అరెస్టు చేయడం ఆయన ఏమైనా టెర్రరిష్టా..?అని ప్రశ్నించారు. అయ్యన్నపాత్రుడు అరెస్టు రాజకీయ కక్షతో,ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం వైసిపి చేస్తుందన్నారు. అర్థరాత్రి మాజీ మంత్రి ఇంటికి వెళ్లి అరెస్టు చేయాల్సిన అవసరమేంటని ప్రభుత్వాన్ని నిలదీశారు. ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎత్తి చూపినందుకు అయ్యన్నపాత్రుడిని ఆయన కుమారుడిని అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు జొన్నగిరి చంద్రన్న,చక్రపాణి,ఏకాంతు, హేమాద్రినాయుడు,వెంకట్రాముడు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిణిగేరి నుండి శ్రీశైలంకు భక్తులు పాదయాత్ర

**ఆస్పరి,నవంబరు 3,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో వెలసిన శ్రీగిరి పంచలింగేశ్వర స్వామి ఆలయం నుండి ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన రమాదేవి దంపతుల ఆద్వర్యంలో దాదాపుగా 650మంది భక్తులు శ్రీశైలంకు గురువారం పాదయాత్రగా బయలుదేరారు. కార్తీక మాసం పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల భక్తులు శ్రీశైలంకు వెళ్తారు. ముందుగా శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన మాట్లాడుతూ శ్రీశైలంకు వెళ్లే భక్తులు ఫారెస్ట్ అడవుల్లో రెండ్రోజుల పాటు భజనలు చేస్తూ డప్పులతో మారుమోగుతుందన్నారు. ఈ రెండ్రోజులు శ్రీశైలంకు వెళ్తూ పెద్దచెరువు,భీముని కొలువు ప్రాంతాల్లోని నిద్రించి చిన్నా,పెద్దలు ఓం నమ:శివాయా అంటూ వెళతారు. 3న గురువారం బయలుదేరి 5వ తేదీ శనివారం ఉదయం శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబిక దేవి అమ్మవార్లను దర్శించుకోనున్నట్లు ఆయన తెలిపారు. పాదయాత్ర వెళ్లిన భక్తులకు శ్రీనివాసనాయన ఆద్వర్యంలో దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త కనకదాసు జయంతిని ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలి



నినాదాలు చేస్తున్న కురువ సంఘం నాయకులు

**హాలహర్వి,నవంబరు 3,ప్రభాతవార్త :** శ్రీ భక్తకనకదాసు జయంతిని ప్రభుత్వ లాంచనాలతో నిర్వహించాలని కురువ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రమైన హాలహర్విలో శ్రీ భక్తకనకదాసు విగ్రహం వద్ద మాజీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మోహన్‌ప్రసాద్ కురువలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శ్రీ భక్త కనకదాసు జయంతిని ప్రతి ఏడాది ప్రభుత్వమే నిర్వహించే విధంగా పర్మినెంట్ జీఓ జారీ చేయాలన్నారు. ఈ నెల 11న మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తకనకదాసు జయంతిని జయప్రదం చేయాలన్నారు. అలాగే అన్ని గ్రామాల్లో మాదాసి-మాదారి కురువలకు ఎస్‌సి సర్టిఫికేట్ మంజూరుకై వినతిపత్రాలను ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఇవ్వాలన్నారు. ఈ కార్యాక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి బసప్ప,బిసి కార్పొరేషన్ డైరెక్టర్ బజారప్ప,జడ్‌పిటిసి లింగప్ప,గూళ్యం లింగమలప్ప,గూళ్యం ఎంపిటిసి వన్నూరప్ప,చింతకుంట రమేష్,నిట్రవట్టి సికిందర్,విరుపాపురం రాజ,హాలహర్వి వై మల్లప్ప,సిద్దప్ప,హనుమంతరెడ్డి,బింగి గడిలింగ,లింగప్ప, రాజ,సర్పంచ్ సుధాకర్,ఎస్‌కె గిరి,నేరానికి రవిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ పెద్దను కోల్పోయాం

–మాజీ ఎమ్మెల్యే భూమా పెద్దమ్మ అకస్మిక మృతి



**నంద్యాల, నవంబరు 3, ప్రభాతవార్త:** నంద్యాల టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ, మాజీ ఎమె మ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పెద్దమ్మ అయిన కుందూరి శివనాగలక్ష్మమ్మ గురువారం అకస్మికంగా మృతిచెందారు. ఆమె మృతికి భూమా బ్రహ్మానందరెడ్డి నివాళ్లు అర్పించారు. శివనాగలక్ష్మమ్మ భర్త శివశంకర్‌రెడ్డి డిఎంఅండ్ హెచ్‌ఓగా పనిచేసి పదవీ విరమణచేసి మృతిచెందారు. కుటుంబ పెద్దను కోల్పోయామని భూమా అవేదన వ్యక్తం చేశారు. ఐటిడిపి ఇన్‌చార్జీ కుందూరు శివరామిరెడ్డి తల్లి అయిన శివనాగలక్ష్మమ్మ మరణం ఆ కుటుంబలో పెద్ద విషాదం నెలకొంది. ఆళ్లగడ్డ మండలం ఎంవినగర్‌లో ఉన్న శివనాగలక్ష్మమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. అందరిని అప్యాయంగా పలకరిస్తు తలలో నాలుకలా ఉన్న పెద్దమ్మ మృతి కుటుంబానికి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో టిడిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహాం ఏర్పాటు



జిల్లా టిడిపి కార్యాలయంలో ఎన్‌టిఆర్ విగ్రహాం

**కర్నూలు న్యూసిటి, నవంబరు 3, ప్రభాతవార్త:** టిడిపి పార్టీ వ్యవస్థా పకుడు ఎన్‌టిఆర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి అధ్వర్ యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గురువారం పార్టీ కార్యాలయంలో టిడిపి పార్టీ అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, కర్నూలు ఇన్‌చార్జీ టిజి భరత్, మాజీ ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి హాజరై ప్రసంగించారు. ఈనెల 12న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా విగ్రహాన్ని అవిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఈవిగ్రహ ఏర్పాటుకు ఎన్నో సంవత ్సరాల నుంచి అనుకున్న కల నేరవేరు ్చకున్నామన్నారు. పార్టీ కార్యాలయంలో నెలకొల్పడం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ఎంతో ఉత్సాహాన్ని నింపిందన్నారు. విగ్రహ ఏర్పాటులో అందరు సహకరించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అబ్బాస్,చంద్రకళా బాయి, జేమ్స్ , సత్రం రామకృష్ణుడు,రామాంజనేయుడు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రరెడ్డిని గెలిపించండి



**దేవనకొండ,నవంబరు 3,ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల నుండి వైసిపి పార్టీ బలపరుస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డిని గెలిపించాలని వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున కోరారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2019అక్టోబరు నాటికి ఏదైనా డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతిఒక్కరూ ఫారం 18తో పాటు డిగ్రీ దృవీకరణ పత్రం,పాస్ ఫోటో,ఆధార్ కార్డు జతపరిచి ఓటు నమోదు కోసం నవంబరు 7వ తేదీలోపు తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించి ఓటు నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే ఏడాది మార్చిలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీగా వెన్నపూస రవీంద్రరెడ్డికి మద్దతు ఇచ్చి భారీమెజార్టీతో గెలిపించాలని కోరారు.

# స్టాఫ్ నర్స్ విద్యార్థులకు భద్రత పెంచండి.....

**కర్నూలు క్రైమ్,నవంబర్,03,ప్రభాతవార్త ః-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులలో విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్‌లకు నర్సింగ్ విద్యార్థులకు రక్షణ కరువైందని వారికి ప్రత్యేక చట్టం రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నర్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు మంజూలాదేవి ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 24 గంటలు ప్రజా సేవలో ఉంటూ విధులు నిర్వహిస్తున్న స్టాఫ్ నర్స్‌ల పై నర్సింగ్ విద్యార్థులపై దాడికి పాల్పడడం దురదృష్టకరమైన ప్రక్రియని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పిహెచ్‌సిలో ముగ్గురు స్టాఫ్ నర్సులు ఇబ్బందులు ఎదుర్కోటున్నారని నలుగురిని ఏర్పాటు చేయాలని వారు కోరారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర విభాగంలో చికిత్స నిమిత్తం వచ్చిన రోగి తాగిన మైకంలో నర్సింగ్ విద్యార్థిపై దాడికి పాల్పడడం హేమమైన చర్య అని తెలిపారు. కావున స్టాఫ్ నర్స్‌లకు నర్సింగ్ విద్యార్థులకు ప్రభుత్వం రక్షణ సిబ్బందిని ఏర్పాటు చేయాలని దాడికి పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

